క్లుప్తంగా

నియామకం



మాధవరావుకు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: వైరా మండల కాంగ్రెస్ కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడిగా చింతనిప్పు మాధవరావు నియమితులయ్యారు.ఈ మేరకు జిల్లా కిసాన్ ఖేత్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ నియమాక ఉత్తర్వులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ.. వైరా మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. మాధవరావును అభినందించిన వారిలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, కిసాన్ ఖేత్ రాష్ట్ర నాయకుడు దాసరి దానియేలు, మండల అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, ఎంపీటీసీ కృష్ణారావు, హరినాథ్, అశోక్, సీతారాములు తదితరులు అభినందించారు.

మెరిట్ విద్యార్థికి సన్మానం



దరిపల్లి మనోజ్‌ను సత్కరిస్తున్న కుమ్మరి సంఘం నాయకులు

వైరా: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన దరిపల్లి సాయిబాబు, నాగమణి దంపతుల కుమారుడు మనోజ్ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 467/470 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని మొల్లమాంబ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో.. శాలువ జ్ఞాపికతో సోమవారం సత్కరించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు గుమ్మడిదల వెంకటనారాయణ, సంగెపు వెంకటేశ్వర్లు, గుడిమెట్ల మోహన్‌రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నరేష్, మధు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులకు ఇల్లు ధ్వంసం



ధ్వంసం అయిన ఇంటిలో బాధితులు

ముదిగొండ: ముదిగొండలో ఆదివారం రాత్రి ఒక్క సారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో ఓ ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసం అయింది. పల్లపు శంకర్, కస్తూరి దంపతులు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గాలిదుమారానికి ఇంటిపై కప్పు పూర్తిగా లేచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామని శంకర్ దంపతులు ఆవేదనకు గుర్రైయ్యారు. అసలే తనకు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నా తమకు ఇలా జరిగిందని.. ప్రభుత్వం తనకు గూడు ఏర్పాటు చేసుకోవడానికి సాయమందించాలని వేడుకుంటున్నారు.

ఏన్కూరులో వడగళ్ల వాన



ఏన్కూరులో కురిసిన వడగండ్లు

ఏన్కూరు: మండలంలో సోమవారం సాయంత్రం వడగండ్ల వాన కురిసింది. గాలివానతో పాటు వడగండ్లు పడ్డాయి. ఎండలతో ఉక్కిరిబిక్కిరి గుర్రై ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. గాలీవాన కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

నేడు సర్వసభ్య సమావేశం

వైరారూరల్: వైరా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ వేల్పుల పావని అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పి.సరస్వతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

నెరవేరని లక్ష్యం..

- పేరుకే ప్రణాళికలు..
- నర్సరీలకే పరిమితమైన మొక్కలు
- సగం కూడా నాటని వైనం

ముదిగొండ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హరితహార పథకం మండలస్థాయి అధికారులు నిర్లక్ష్యం ఫలితంగా ముదిగొండ మండలంలోని డ్వామా, సామాజిక అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో సగానికిపైగా మొక్కలు అడవిని తలపించేలా ఎత్తుగా పెరిగిపోయాయి. ఈ నర్సరీల్లో మొక్కలు వేర్లు భూమిలోకి వెళ్లిపోవడంతో ప్రస్తుతం వేసేందుకు అనువుగా లేవు. నర్సరీలను ఏర్పాటు చేసే సమయంలో అధికారులు నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరించడంతో రైతులకు ఉపయోగపడని వేల మొక్కలు నర్సరీల్లో పెంచారు. దీంతో రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసి నర్సరీల్లో సగానికిపైగా మొక్కలను తీసుకువెళ్లేందుకు రైతులు విముఖత చూపుతున్నారు.

నిరుపయోగంగా 1.32లక్షల మొక్కలు..

మండలంలో 25 పంచాయతీల్లో ఉన్న నర్సరీల్లో ఈ ఏడాది 1.32 లక్షల.. ఐదు రకాల మొక్కలు నిరుపయోగంగా ఉన్నాయి. ఫలితంగా నర్సరీల్లో మొక్కలు పైకి ఎదుగుతున్నయి. కొన్ని చోట్ల అధికారులు బయట ప్రదేశాల్లో మొక్కలు నాటినట్లు లెక్కలు చూపిస్తుంటారు. కొన్ని ప్రదేశాల్లో నాటినా వాటి సంరక్షణ లేక కొద్దిరోజులకే ఎండిపోతున్నాయి. దీంతో లక్షల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నాయి.

మండలంలో ఇలా..

ముదిగొండ మండలంలో గతంలో 25 నర్సరీల్లో రూ.16 లక్షలతో 6.5 లక్షల మొక్కలు పెంపకం చేపట్టి రైతులు వ్యవసాయ భూములు, ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలువ గట్లు, చెరువు కట్టలు, రహదారుల వెంట శ్మశాన వాటికల్లో నాటారు. ఖాళీ జాగ కనబడకుండా మొక్కలు పెంపకం చేపట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలనేదే ప్రభుత్వ ధ్యేయం. కానీ కొందరు అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ప్రభుత్వ ఆశయం నెరవేరకుండా పోయింది. ప్రభుత్వ కార్యాలయాల్లో నాటిన మొక్కలకు మోక్షం లేక ఎండిపోయాయి. రూ.లక్షల వెచ్చించి చేపట్టిన ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడంలో అధికారులు విఫలం చెందారనే ఆరోపణలున్నాయి. ఇకనైనా పాలకులు, అధికారులు పర్యావరణంపై దృష్టి పెట్టి మొక్కలు నాటి సంరక్షించాలని ప్లాస్టిక్ భూతాన్ని తరమికొట్టాలని ప్రజలు కోరుతున్నారు.



అయ్యగారిపల్లి పల్లెప్రకృతి వనంలో ఎండిన మొక్కలు



వల్లబి నర్సరీలో ఎత్తుగా పెరిగిన మొక్కలు

పేరుకే నర్సరీలు..



ప్రతీ గ్రామంలో నర్సరీలున్నాయి, కాని వాటిల్లో సరైన పెంపకం లేకపోవడం, పూర్తిగా నాటలేకపోవడంతో చాలా వృథా అవుతున్నాయి. అధికారులు పూర్తి బాధ్యత తీసుకుని ప్రజాధనం వృథా కాకుండా హరితహారం మొక్కలు నాటి పర్యావరణాన్ని పచ్చగా ఉండే విధంగా పంచాయతీ అధికారులు, సిబ్బంది చూడాలి.

– కోయ ధనమూర్తి, వల్లబి

సూచనలు చేస్తున్నాం..



ప్రతీ పంచాయతీలో కార్యదర్శులకు హరితహారం మొక్కలపై అవగాహన కల్పించి, సూచనలు చేస్తున్నాం. వాటిని రక్షించే బాధ్యత కూడా సిబ్బందిదే. ఎక్కడా మొక్కలు ఎండిపోకుండా చూస్తున్నాం. షేడ్‌నెట్‌లు అమర్చాం. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నాటించి, రెండు సంవత్సరాలు కాపాడే బాధ్యత చూస్తున్నాం.

– శ్రీధర్‌స్వామి, ఎంపీడీఓ, ముదిగొండ

రైతు బిడ్డగా ఆదరించండి

ముదిగొండ: కాంగ్రెస్ వచ్చిన దగ్గరనుంచి కరువు వచ్చిందని, అందరికీ అందుబాటులో ఉండి రైతు బిడ్డగా సేవ చేస్తానని ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ముదిగొండలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ప్రజల దీవెనలతో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించి చరిత్ర తిరగరాయబోతుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న జాతీయ రహదారులన్నీ నేనే తీసుకువచ్చానని, ఖమ్మం బిడ్డగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్లు అడగటానికి ఎలా వస్తారన్నారు. వారిని ప్రజలు నిలదీయాలని, ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. తనకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపులేటి దుర్గ, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్‌గౌడ్, నాయకులు ఎర్ర వెంకన్న, మీగడ శ్రీనివాస్‌యాదవ్, పసుపులేటి వెంకట్, మోరం పాపారావు, పచ్చా సీతారాములు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

కల్లూరురూరల్: పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కల్లూరు మండలంలోని కిష్టయ్య బంజరులో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. మండల, గ్రామస్థాయి, బూత్‌స్థాయి నుంచి కార్యకర్తలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. దేశంలోని సెక్యులరిజాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీని మళ్లీ కేంద్రంలో అధికారంలోకి తెచ్చి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, చెలికాని రాజబాబు, వడ్లమూడి కృష్ణయ్య, ఎంపీటీసీలు కొండూరి కిరణ్‌కుమార్, మాదిరాజు లక్ష్మణరావు, నాయకులు జనార్ధన్, పుల్లారావు, అఫ్రోజ్, బాబురావు పాల్గొన్నారు.

పంట అవశేషాలు కాల్చకండి



అవగాహన కల్పిస్తున్న ఏఈఓ వంశీకృష్ణ

మధిర: గ్రామాల్లో కోతల అనంతరం పంట అవశేషాలను కాల్చకుండా.. నేలలో కలియ దున్నాలని ఏఈఓలు తెలిపారు. సోమవారం మండలంలో రొంపిమళ్ల, రాయపట్నం, సిరిపురం, మడుపల్లి, మాటూరు గ్రామాల్లో వారు పర్యటించి మాట్లాడారు. మొక్కజొన్న, వరిపంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయని, నేలకు మేలు చేసే క్రిమీకీటకాలు నశించడమే కాక.. భూసారం తగ్గడం లాంటి నష్టాలు కలుగుతాయని పేర్కొన్నారు. పంట అవశేషాలు నేలలో కలియదున్నడం వలన దిగుబడులు 5 నుంచి 10 శాతం వరకు పెరిగే అవకాశముందన్నారు. దుక్కి దున్నే సమయంలో సూపర్ పాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయన్నారు. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు వంశీకృష్ణ, రవితేజ, సిందూర్, అమృత, శిరీష, నికిత, రైతులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా చేరొద్దు..

కారేపల్లి: స్థానిక నాయకుల అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీలో చేరితే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చందూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల అనుమతి లేకుండా ఎమ్మెల్యే సమక్షంలో చేరారని తెలియడంతో విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. ఈ చేరిక పరిగణలోకి తీసుకోవద్దని ఆయన సూచించినట్లు తెలిపారు. కావున చందూ చేరిక చెల్లదని ఆయన పేర్కొన్నారు.

'విజయ'లో ఘనంగా ఫేర్ వెల్

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, ఎంబీఏ ఫైనల్‌ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాహ్య ప్రపంచంలోకి వెళ్లిన తర్వాత ఉద్యోగ సాధనలో మంచి భవిష్యత్ సాధించాలన్నారు. నాణ్యమైన విద్యతో పాటు.. ఉద్యోగ సాధనలో వెనుకంజ వేయకుండా సదుపాయాలు కల్పిస్తున్న కళాశాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చిన్నయ్య, డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ట్రెనింగ్, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తెరుణమ్ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఫరీద్‌బాబా సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరారూరల్: మండలంలోని దాచాపురం గ్రామంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ఆధ్వర్యంలో గరికపాడు సొసైటీ అధ్యక్షుడు అయిలూరి కృష్ణారెడ్డి, దాచాపురం, గరికపాడు మాజీ సర్పంచులు వేల్పుల జయరాజు, కోటా ఏలీషా, దాచాపురం ఉపసర్పంచ్ గుడూరు రామిశెషిరెడ్డి, నాయకులు ముక్కార వెంకటకృష్ణారెడ్డితో పాటు సుమారు 200 కుటుంబాలు బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో రోశయ్య, రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి దాసరి దానియేలు, దార్నా రాజశేఖర్, పుచ్చకాయల వీరభద్రం, పాదిలి హరినాథ్, పల్లపు కొండలు, పమ్మి అశోక్, మట్టూరి కృష్ణారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి: కారేపల్లి మండలం నుంచి బీఆర్ఎస్, టీడీపీ పార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కారేపల్లి భారత్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెవులు చందూ, బస్టాండ్ సెంటర్‌కు చెందిన ఆదెర్ల రాములు, మాధారం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి వీరయ్య, కాసాని లక్ష్మీనారాయణ, ఎస్‌కే బందేలి, బానోత్‌శ్యామ్‌లాల్, బట్టు నర్సయ్య, శ్రీను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బానోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, అజ్మీర నరేష్, నాగేశ్వరరావు, వెంకటప్పారావు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో వంద కుటుంబాలు..

తల్లాడ: మండలంలోని లక్ష్మీపురంలో ఆదివారం రాత్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ సమక్షంలో మాజీ సర్పంచులు ఓబుల సీతారావిరెడ్డి, జంగా సత్యనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో సుమారు వంద కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దయానంద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలోని రెండు బీఆర్ఎస్ వర్గాలు ఒకే రోజు వేర్వేరుగా పార్టీలో చేరారు. వెంగన్నపేటలో 30 కుటుంబాలు ఇతర పార్టీల నుంచి దయానంద్ సమోంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



తల్లాడ: లక్ష్మీపురంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ సీతారామిరెడ్డి, అనుచరులు

కూలీల సమస్యలు పరిష్కరించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న విఠల్‌రావు

పెనుబల్లి: ఉపాధిహామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు అన్నారు. సోమవారం మండలంలోని కొత్తకారాయిగూడెం గ్రామంలో ఉపాధిహామీ కూలీల పనిప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ.. ఉపాధీలకు కూలీ రోజుకు రూ.600 ఇవ్వాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధిహామీ పనిని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పోట్రు రాజారావు, తడికమళ్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

చింతకాని: మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో ఓ బాలిక అదృశ్యమైనట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన బాలిక నాగిలిగొండ గ్రామంలో ఉండే తన అమ్మమ్మ గారి ఇంటికి వచ్చింది. సదరు బాలిక ఈనెల 4వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బాలిక తాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

గుడుంబా పట్టివేత

కొణిజర్ల: మండలంలోని తీగలబంజరలో ఓ ఇంటిలో నిల్వ ఉంచిన గుడుంబాను ఎక్సైజ్ అధికారులు సోమవారం సాయంత్రం పట్టుకున్నారు. వైరా ఎక్సైజ్ సీఐ మమతశ్రీ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మంగ్యా ఇంట్లో గుడుంబా నిల్వ ఉంచాడని స్థానికులు అందించిన సమాచారం మేరకు సీఐ సారథ్యంలో ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి.. సుమారు 4 లీటర్ల గుడుంబా లభ్యమైంది. దానిని స్వాధీనం చేసుకుని వైరా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

విరిగిన విద్యుత్ స్తంభం

చెట్లకు కట్టిన కరెంట్ తీగలు



కేజీ సిరిపురంలో విరిగిపడిన విద్యుత్ స్తంభం

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురంలో గల పీహెచ్‌సీ సమీపంలో గత నెలరోజుల కిందట విద్యుత్ స్తంభం విరిగింది. దీంతో అధికారులు తీగలను పక్కనే ఉన్న చెట్టుకు కట్టి విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. గాలిదుమ్ములు, వర్షాలు కురుస్తున్నందున ఏదైన ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా.. స్తంభం పంచాయతీ పరిధిలో ఉందని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని, పంచాయతీ వారిని అడిగితే విద్యుత్ శాఖను అడగాలని సమాధానం చెబుతున్నారని ప్రజలు వాపోయారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే అధికారుల స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



పచ్చని చెట్లకు విద్యుత్ తీగలు కట్టి కరెంట్ సరఫరా చేస్తున్న దృశ్యం

ప్రచార పర్వం

'నామ'ను గెలిపించాలని ప్రచారం



సత్తుపల్లిరూరల్: ఓటర్లను అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిరూరల్/తల్లాడ: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం కిష్టారం, గౌరిగూడెం, కొత్తూరు, సదాశివునిపేట గ్రామాల్లో సోమవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రచారం నిర్వహించారు. అదే విధంగా తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం, నారాయణపురం గ్రామాల్లో సోమవారం ఉపాధిహామీ కూలీలను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, నాయకులు బద్దం కోటిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు కూసంపూడి రామారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, నాయకులు శంకర్‌రావు, హరికృష్ణారెడ్డి, చెన్నారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సాంబశివరెడ్డి, శివ రాంబాబు, మురళీకృష్ణ, సీతయ్య, గాంధీ, శ్రీను, రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు సునీత, సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య, అప్పారావు, అప్పారావు, నరేంద్ర, నర్సింహారావు, నారాయణ, అప్పారావు, రాములు, సుందరం, కృష్ణ, హరిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో..

చింతకాని: నామను గెలిపించాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు కోరారు. మండల పరిధిలోని నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో సోమవారం రాత్రి వారు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య, నాయకులు మంకెన రమేష్, నెల్లూరి రమేష్, సిలివేరు సైదులు, బండి రామారావు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో...

కల్లూరురూరల్: బీఆర్ఎస్ ఖంపీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ.. మండలంలోని గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. మండలంలోని చండ్రుపట్ల, తెలగవరం, మర్లపాడు, కృష్ణయ్య బంజరు, వాచ్యనాయక్‌తండా, బోడిమెల్ల తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, రఘు, కృష్ణ, వెంకటేశ్వరరావు, కిషోర్, రవి, ప్రసాద్, దావూద్, వెంకటరత్నం, జమలమ్మ, ఆర్లప్ప, కమిలి, కిరణ్, రాజు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం మండలంలో..

ఎర్రుపాలెం: నామను గెలిపించాలని మండలంలోని భీమవరం, నర్సింహాపురం, మీనవోలు, ఎర్రుపాలెం తదితర గ్రామాల్లో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, జెడ్పీటీసీ కవిత ఇంటింటి ప్రచారం నిర్వహించి.. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, రామకోటేశ్వరరావు, కిశోర్, నాయకులు కిశోర్, బహదూర్‌ఖాన్, పవన్‌కుమార్, కాశేశ్వరరావు, భాస్కర్, శ్రీనివాసరెడి పాల్గొన్నారు.

నరసింహారావుపేటలో బీజేపీ నాయకుల ప్రచారం..

తల్లాడ: మండలంలోని నరసింహారావుపేట గ్రామంలో సోమవారం ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు గెలుపును కాంక్షిస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా.. అభ్యర్థి వినోద్‌రావు తనయుడు తాండ్ర వినయ్‌రావు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, ఎల్లంకి సుధాకర్, కటుకూరి రవితేజ, కిరణ్, నరేష్, కృష్ణ, వెంకటి, నరసింహారావు, హనుమంతురావు, గోపి, సతీష్, రమేష్ పాల్గొన్నారు.



నరసింహారావుపేటలో ఇంటింట ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

రఘురాంరెడ్డిని గెలిపించాలని..



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎర్రుపాలెం: కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం, బుచ్చిరెడ్డిపాలెం, చొప్పకట్లపాలెం, భీమవరం తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎర్రుపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ షేక్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, ఎంపీపీ శిరీష, నాయకులు నర్సింహారావు, కృష్ణారావు, శ్రీనివాసరావు, భాస్కరరావు, త్రివేణి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణరావు, వెంకటనారాయణ, రాజేష్, కొండ తదితరులు పాల్గొన్నారు.